


18 వ వసంతంలోకి

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్





గురువారం 16 జనవరి 2025 పేజీలు 8


# ఘనంగా ముగిసిన కైట్ ఫెస్టివల్

▶▶ పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన అంతర్జాతీయ కైట్ అండ్ స్వీట్స్ ▶▶ పాల్గొన్న కైట్ ప్లేయర్స్ ప్రజలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రతి ఏటా సంక్రాంతి పండుగ సందర్భంగా సికింద్రాబాద్‌లోని పెరెడ్ గ్రౌండ్‌లో రాష్ట్ర టూరిజం,సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ కైట్ అండ్ స్వీట్స్ ఫెస్టివల్‌లో భాగంగా మంగళవారం నిర్వహించిన కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో కైట్ అభిమానులు,ప్రజలు,విదేశీయులుసైతం పాల్గొని ఎంతో ఆనందంలో,వినోదంలో మునిగితేలారు. ఈ ఫెస్టివల్‌లో విభిన్న తరహాల్లో పతంగులు ఆకాశంలో ఏగురుతుంటే,కైట్ అభిమానులు, ప్రజలు ఎంతో ఆసక్తిగా ఆనందోత్సవంతో తిలకించి, వినోదంలో మునిగిపోయారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు.





# సీతాఫల్‌మండి సెట్విన్ విస్తరణకు ఏర్పాట్లు

సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావు గౌడ్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండిలోని సెట్విన్ కేంద్రం కార్యకలాపాలు విస్తరించి, రాష్ట్రంలో మోడల్‌గా తీర్చిదిద్దుతామని సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. సీతాఫలమండి సెట్విన్ కేంద్రం విస్తరణ లో భాగంగా అదనపు స్లాబ్ నిర్మాణం పనులను పద్మారావు గౌడ్ బుధవారం ప్రారంభించారు. నిర్మాణంలో నాణ్యతను పాటించడంతో పాటు అన్ని ట్రేడ్‌లకు అవసరమైన శిక్షణ కల్పించే ఏర్పాట్లు జరపాలని అధికారులను పద్మారావు గౌడ్ ఆదేశించారు. సుమారుగా పదేళ్లుగా తాము సీతాఫలమండిలో నెలకొల్పిన సెట్విన్ కేంద్రం ద్వారా స్కిల్ డెవలప్మెంట్ కు సంబంధించి వేల మంది యువత ప్రయోజనం పొందారని తెలిపారు. ఈ కేంద్రం కార్యకలాపాలు విస్తరించేలా ఏర్పాట్లు జరుపుతున్నామని పద్మారావు గౌడ్ పేర్కొన్నారు.

# మల్కాజిగిరిలో...ఘనంగా 'సంక్రాంతి సంబురాలు'

▶▶ కుటుంబ సభ్యులతో కలిసి పతంగులు ఎగుర వేసిన ఎమ్మెల్యే, కార్పోరేటర్ ▶▶ తన ఇంటిముంగిట ముగ్గువేసిన కార్పొరేటర్





మల్కాజిగిరి,మేజర్ న్యూస్: సంక్రాంతి సంబురాలను మల్కాజిగిరి సర్కిల్ పరిధి లోని మల్కాజిగిరి, గౌతం నగర్, ఈస్ట్ ఆనంద్ బాగ్, మౌలాలి, వినాయక్ నగర్, నేరేడ్ మెట్ డివిజన్ లలో ప్రజలు ఆనందోత్సాహాల నడు మ ఘనంగా జరుపుకున్నారు. మహిళలు ఇళ్ళ ముంగిట రంగు రంగుల ముగ్గులు వేయడంతో శోభాయమానంగా కనిపించా యి. నవధాన్యాలతో గొబ్బెమ్మలు పెట్టారు. మిగతా 3లో

నగరంలో భారీగా చైనా మాంజాను పట్టుకున్న

# నగర టాస్క్‌ఫోర్స్ పోలీసులు...

107 కేసులు నమోదు-రూ.90లక్షల విలువైన మాంజా స్వాధీనం...





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగలను పురస్కరించుకుని హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ ఆదేశాలమేరకు నగర టాస్క్‌ఫోర్స్ పోలీసులు జంట నగరంలోని పలు ప్రాంతాల్లో అక్రమంగా నిషేధిత చైనా మాంజాను అమ్ముతున్న వ్యాపారులమీద, డీలర్లమీద ఏడు ప్రత్యేక టీమ్‌ల బృందం దాడులు నిర్వహించి,ఈసారి ఏకంగా 107 కేసులు నమోదు చేయగా, మిగతా 3లో

# సంక్రాంతి సందర్భంగా లింగంపల్లిలో ఆటల పోటీలు...

▶▶ కురుమ సంఘం అధ్యక్షుడు గంగ్యాడ మల్లేషం ఆధ్వర్యంలో వాలీబాల్,కబడ్డీ, రన్నింగ్,చెస్ పోటీల నిర్వహణ







నవాబుపేట్,మేజర్ న్యూస్ (జనవరి 15):సంక్రాంతి పండగ సందర్భంగా మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో కురుమ సంఘం అధ్యక్షులు గంగ్యాడ మల్లేశం ఆధ్వర్యంలో గ్రామంలో ఉన్న యువకులకు వాలీబాల్,కబడ్డీ,రన్నింగ్,చెస్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను చూడటానికి గ్రామస్తులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని వారి ఆటలను చూసి ఆనందంలో మునిగితేలారు. కురుమ సంఘం అధ్యక్షుడు మల్లేష్ ని పలువురు గ్రామ పెద్దలు యువకులు, అభినందించారు. ఇలాంటి ఆటల పోటీలను ప్రతి సంక్రాంతి పండుగకు నిర్వహిస్తే చాలా ఆనందంగా ఉంటుందని గ్రామస్తులు తెలిపారు. అంతకు ముందు పండుగలకు రావాలంటే కొంచెం ఇబ్బందిగా ఫీల్ అవుతుంటిమని ఈ సంక్రాంతి పండుగకు మన గ్రామంలో ఆటల పోటీలు నిర్వహించడం వల్ల ఎంతో సంతోషంగా ఉందని ఉద్యోగస్థులు పేర్కొన్నారు. గ్రామ యువకులు, గ్రామస్తులందరూ కలిసిమెలిసి ఆటలాడుతుంటే ఎంతో ఆనందం అనిపించిందని కొందరూ టీచర్స్,గవర్నమెంట్ ఎంప్లాయిస్ తెలిపారు. ఈ సందర్భంగా వారు పోటీలు నిర్వహించిన మల్లేశంను అభినందించారు. వాలీబాల్ పోటీల్లో మొదటి బహుమతి గెలుచుకున్న శ్రీశైలం, ఆంజనేయులు జట్టు రెండో బహుమతి గెలుచుకున్న భీమయ్య జట్టు, కబడ్డీ మొదటి బహుమతి గెలుచుకున్న భీమయ్య జట్టు, రెండవ బహుమతి అందుకున్న ఎస్.శ్రీశైలం జట్టు ,జూనియర్ కబడ్డీ పోటీలలో మొదటి బహుమతి అందుకున్న కే.భీమయ్య జట్టు, రెండో బహుమతి అందుకున్న అభిలాష్ రెడ్డి జట్టు, చదరంగంలో మొదటి బహుమతి జె.శశివర్ధన్ రెడ్డి, రెండవ బహుమతి కే.భీమయ్య, రన్నింగ్ పోటీలలో సబ్ జూనియర్ మొదటి బహుమతి సి. అభిలాష్ రెడ్డి, రెండో బహుమతి బి.సంపత్ , జూనియర్ రన్నింగ్ పోటీలలో పి.సిద్ధార్థ రెడ్డి మొదటి బహుమతి, రెండో బహుమతి బి.రాజు,సీనియర్ రన్నింగ్ పోటీల్లో కే.భీమయ్య మొదటి బహుమతి,రెండో బహుమతి ఎం.శ్రీనివాస్‌లు అందుకున్నారు. ఈ పోటీలకు ఆర్గనైజర్స్‌గా విఠల్ రెడ్డి, క్రాంతి,భీమయ్య, గంగ్యాడ శ్రీశైలం, కండ్లపల్లి శ్రీశైలం వ్యవహరించారు. ఈ పోటీల్లో పాల్గొన్న ప్లేయర్స్ కు అంతప్పగూడ మహేందర్ టీషర్టులు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి సోలిపేట నర్సింలు, మాజీ ఎంపిటిసి వడ్ల పరమేష్, మాజీ ఉప సర్పంచ్ భాగ్యమ్మ శ్రీనివాస్, వికారాబాద్ జిల్లా బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు సంగీతం చంద్రకాంత్, లింగంపల్లి కాంగ్రెస్ విలేజ్ అధ్యక్షులు కుమార్ యాదవ్, కురుమ సంఘం నాయకులు గంగ్యాడ శ్రీశైలం,బి.మల్లేశం కండ్లపల్లి శ్రీశైలం, గంగ్యాడ రమేష్, గంగ్యాడ పరమేష్, కాంతి ప్రభాకర్, షేంపురం నారాయణ, గ్రామస్తులు ఆర్మీ శేఖర్ రెడ్డి, జె. వెంకటరెడ్డి, షేంపురం అనంతయ్య, శంపూర రాములు,నర్సింలు, పాండురంగం, విటల్,సింగితం మాణిక్యం తదితరులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గుంతభాసుపల్లిలో ఘనంగా జాతర ఉత్సవాలు...

★భక్తిశ్రద్ధలతో గ్రామ దేవతలకు బోనాలు

★ఘనంగా గ్రామ దేవతకు బోనాలతో నైవేద్యాలు






తాండూర్ రూరల్,మేజర్‌న్యూస్ (జనవరి 15):తాండూరు మండల పరిధిలోని గుంత బాస్ పల్లి గ్రామంలో బుధవారం గ్రామ దేవత జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. జాతర జరిపించడం వల్ల ప్రజలు సుఖసంతోషాలతో ఉంటారని గ్రామస్థుల నమ్మకం. గ్రామ దేవతైన ఊరడమ్మకు ఘనంగా పూజలు చేశారు. శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు, డప్పు వాయిద్యాలతో ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాల ఊరేగింపుతో ఆలయం వరకు చేరుకొని ప్రత్యేక నైవేద్యాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ జగదీష్, గ్రామ పెద్దలు సయ్యద్ గౌస్ పటేల్, అజ్గర్ పటేల్, మహబూబాబాద్, దస్తాయ గౌడ్, చిన్న కాశప్ప గ్రామ యువకులు, మహిళలు పాల్గొన్నారు.

# ఘట్‌కేసర్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులుగా కొమ్మిడి మహిపాల్‌రెడ్డి నియామకం



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(జనవరి, 15): భారతీయ జనతా పార్టీ ఘట్‌కే సర్ మున్సి పాలిటీ అధ్యక్షులుగా కొమ్మిడి మహిపాల్‌రెడ్డి నియమితులైనారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ చందుపట్లగూడకు చెందిన మహిపాల్‌రెడ్డి బిజెపి పటిష్టతకు అందిస్తున్న సేవలను గర్తించి పార్టీ అధిష్టానం ఆయనకు మున్సిపాలిటీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించింది. ఈ మేరకు జిల్లా పార్టీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వి.మురళీధర్‌గౌడ్ ఆయన ఎన్నిక పత్రాన్ని జారీ చేశారు. 1994 నుంచి ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా, ఎబివిపి నాయకునిగా పనిచేస్తూ వివిధ హోదాలలో ఆయన మండల, జిల్లా స్థాయిలలో పలు పదవులను చేపట్టి పార్టీ అభివృద్ధికి కృషి చేశారు. ఇటీవల వరకు మహిపాల్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వ సెంట్రల్ బోర్డు ఆఫ్ ఫిలిమ్ సర్టిఫికేషన్(సీబిఎఫ్‌సి) సభ్యులుగా పని చేశారు. గతంలో ఆయన ఉమ్మడి ఘట్‌కేసర్ బిజెవైఎం ఉపాధ్యక్షులుగా, అధ్యక్షులుగా, రంగారెడ్డి జిల్లా బిజెవైఎం ప్రధానకార్యదర్శిగా , మండల బిజెపి ప్రధానకార్యదర్శిగా, కిసాన్ మోర్చా జిల్లా ప్రధానకార్యదర్శిగా పార్టీకి సేవలందిస్తూ వస్తున్నారు. 2008నుండి 2013 ఎన్‌ఎఫ్‌సినగర్ ఉపసర్పంచ్‌గా ప్రజలకు సేవలందించారు. పార్టీ రాష్ట్ర, జిల్లా అధిష్టానాలు చర్చించి మహిపాల్‌రెడ్డి మున్సిపల్ అధ్యక్షులుగా నియమించారు. తనకు తనకు పదవిని అప్పగించి, వచ్చేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఆయన కృతజ్ఞతలు తెలియజేస్తూ, తనకు అప్పగించి బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని తెలిపారు.

# హిందూ సనాతన ధర్మం పునర్వైభవం వైపు ...

★బీజేపీ మేడ్చల్ ఇంచార్జ్ ఏనుగు సుదర్శన్ రెడ్డి





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 15):మేడ్చల్ నియోజకవర్గం ఘట్కేసర్ మండలం ఎదులాబాద్ గ్రామంలోని 6 వందల ఏళ్ల ప్రాచీన శ్రీ గోధా రంగనాయక స్వామి దేవాలయంలో కళ్యాణ మహోత్సవం సందర్భంగా బీజేపీ మేడ్చల్ ఇంచార్జ్ ఏనుగు సుదర్శన్ రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...., గత దశాబ్ద కాలంలో భారతదేశంలో సనాతన ధర్మం పునరుజ్జీవనాన్ని కొనసాగిస్తూ, ప్రాచీన ఆలయాలు పునర్వైభవం సాధించడం గొప్ప పరిణామమని అన్నారు. గోధా రంగనాయక స్వామి దేవాలయంలో ధనుర్మాసం సందర్భంగా వందలాది కుటుంబాలు వ్రతాలు నిర్వహించడం హర్షణీయమని, ఇంతటి మహిమాన్విత ఆలయానికి పట్టు వస్త్రాలు సమర్పించే అవకాశం తన పూర్వజన్మ సుకృతమని అభివర్ణించారు. అంతేకాక, నియోజకవర్గ ప్రజల కోసం దేవుడి ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.

# ఘనంగా గొట్టిగ వెంకటమ్మ 8వ వర్ధంతి వేడుకలు...

★ తల్లి సమాధికి నివాళులర్పించిన సిటీ కేబుల్ ఎండి నర్సింహారెడ్డి(బాబు)



తాండూరు రూరల్,మేజర్‌న్యూస్(జనవరి15):తెలంగాణ రాష్ట్ర మాజీ విద్యాశాఖ మంత్రి పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి తల్లి స్వర్గీయ గొట్టిగ వెంకటమ్మ, తండ్రి స్వర్గీయ మాజీ ఎంపీపీ గొట్టుగ మహిపాల్ రెడ్డిలను స్మరించుకుంటూ గుర్తుచేసుకున్నారు. మంగళవారం కోటబాస్పల్లిలో స్వర్గీయ గొట్టిగ వెంకటమ్మ 8వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సభితారెడ్డి సోదరుడు, తాండూరు సిటీకేబుల్ ఎండి, ఇంద్రారెడ్డి ట్రస్ట్ సభ్యులు నర్సింహారెడ్డి(బాబు) కుటుంబ సభ్యులతో కలిసి స్మృతి వనంలో తల్లి వెంకటమ్మ, తండ్రి మహిపాల్ రెడ్డి సమాధులపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్వర్గీయ మహిపాల్ రెడ్డి సోదరుడు గొట్టిగ రాంరెడ్డి, రాజశేఖర్ రెడ్డి, ఉపాధ్యాయులు నాగప్ప, నర్సిరెడ్డి, కిష్టప్ప, శశిధర్, పోలీసు వెంకటయ్య గౌడ్, రియాజ్, జగదీష్, కరణం చందు, కురవ రాజు, బురానోద్దీన్, బాల రాజు, మాశప్ప, బాలకృష్ణ, నభిసాబ్, చాకలి నర్సింలు, మిట్టబాస్పల్లి నరేందర్ రెడ్డి, నరహరి, మాల సురేష్, చాకలి ప్రకాష్, ఎండీ మౌలానా, చాకలి విజయ్, భరత్, బోయిని విఘ్నేష్, ఎండా దావుద్ గౌసోద్దీన్, అశోక్, కొత్తింటి సమ్మప్ప, కొండన్ రవి, చాకలి శేఖర్, బాల అంజిలప్ప, బాయికాడి చంద్రప్ప, కొత్తింటి పాండు, బోయిని జగదీష్, తలారి వెంకటెష్, ఎస్ఎంసీ మాజీ చైర్మన్ మాల రాప్ప, దావుద్, సీటీకేబుల్ మేనేజర్ నారాయణ గౌడ్, గ్రామ పెద్దలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా సంక్రాంతి సంబరాలు



కొడంగల్, జనవరి 15 (మేజర్ న్యూస్): సంక్రాంతి పండగను కొడంగల్ పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మహిళలు ఇంటి ముందు రంగు, రంగుల ముగ్గులు వేసి ఆకట్టుకున్నారు. చిన్నారులు, యువకులు గాలిపటాలను ఎగరవేశారు. కొడంగల్ మున్సిపల్ పరిధిలోని రెండో వార్డులో కౌన్సిలర్ మధుసూదన్‌యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్‌పర్సన్ వాణిశ్రీయాదవ్ ఇంటి ముందు మహిళలు ముగ్గులు వేసి ఆకట్టుకున్నారు. అనంతరం కౌన్సిలర్ మధుసూదన్‌యాదవ్ చిన్నారులకు గాలిపటాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# డబ్బ కోటి ఆంజనేయుల తల్లి డి. లక్ష్మి మృతి పట్ల సిపిఐ నివాళులు...



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్(జనవరి,15):తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా ఉపాధ్యక్షులు డబ్బ కోటి ఆంజనేయుల తల్లి డి. లక్ష్మి (69) శ్రీరంగవరం గ్రామం, మేడ్చల్ మండలంలో బుధవారం మరణించారు. ఈ సందర్భంగా సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి డి.జి. సాయిల్ గౌడ్ వారి పార్థివ దేహాన్ని సందర్శించి, ఎర్రజెండా కప్పి ఘనమైన నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేస్తూ, విప్లవ జోహార్లతో ఆయన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# ఘనంగా రేణుక ఎల్లమ్మ తల్లి బోనాలు



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 15) :సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతియేటా చేవెళ్ల గ్రామంలో రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల ఉత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎల్లమ్మ దేవాలయంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి ఇంటి నుంచి మహిళలు బోనాలు చేసి ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. నాయకులు మర్పల్లి కృష్ణారెడ్డి, నత్తి కృష్ణారెడ్డి, సత్యనారాయన, పొట్ట దయాకర్ తదితరులు ఉన్నారు.

# క్రీడలతో స్నేహ సంబంధాలు మెరుగు

**–సీఐ భూపాల్ శ్రీధర్ –మాజీ వైస్ ఎంపీపీ శివప్రసాద్ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్**



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 15) : క్రీడలతో స్నేహ సంబంధాలు మెరుగుపడుతాయని చేవెళ్ల సీఐ భూపాల్‌శ్రీధర్ అన్నారు. చేవెళ్ల మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్ తండ్రి శ్రీశైలం జ్ఞాపకార్థంగా మండల పరిధిలోని ఊరెళ్ల గ్రామంలో కర్నె శివప్రసాద్ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈవాలీబాల్ టోర్నమెంట్‌కు ముఖ్యఅతిథిగా చేవెళ్ల సీఐ భూపాల్‌శ్రీధర్ హాజరై క్రీడ పోటీలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... క్రీడాపోటీల వల్ల యువత ఆరోగ్యంతో పాటు స్నేహభావం పెరుగుతుందన్నారు. క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడుతాయన్నారు. గెలుపోటములు సహజంగా తీసుకోవాలని సూచించారు. గ్రామంలో వాలీబాల్ పోటీలు నిర్వహించిన మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్‌ను సీఐ అభినందించారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు జహంగీర్, మలిపెద్ది వెంకటేశంగుప్తా, నాయకులు మర్పల్లి కృష్ణారెడ్డి, డాక్టర్ వైభవ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ వితలయ్య, మాజీ వార్డు సభ్యులు వీరేశం, యాదయ్య, పరమేశ్వర్, గ్రామస్థులు ఉన్నారు.

## పతంగులు ఎగరవేస్తూ బిల్డింగ్ పైనుండి కింద పడి మృతి

**బిజెపి సీనియర్ నాయకుడు కోలన్ శంకర్ రెడ్డి పార్టీ జెండాను కప్పి పార్థివదెహానికి నివాళులర్పించారు**





బాలాపూర్ మేజర్ న్యూస్( జనవరి 15): మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ కార్పొరేషన్ జిల్లెల గూడ 142 బూత్ అధ్యక్షుడు భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు కే. మహేష్ యాదవ్ పతంగులు ఎగరవేస్తూ ప్రమాదవశాత్తు జారీ బిల్డింగ్ పై నుండి పడి మృతి చెందారు. మహేష్ యాదవ్ మృతి విషయం తెలుసుకొని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మాజీ సింగిల్ విండో చైర్మన్ కొలన్ శంకర్ రెడ్డి విచ్చేసి మృతదేహానికి పూలమాలవేసి భారతీయ జనతా పార్టీ జెండా కప్పి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహేష్ మరణం బాధాకరమని ఒక చురుకైన కార్యకర్త భారతీయ జనతా పార్టీ కోయిపోయిందని అన్నారు. ఆ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు సోమేశ్వర్, రమేష్ ముదిరాజ్, కాలనీ సంక్షేమ సంఘం నాయకులు, బస్తీ వాసులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరిలో...ఘనంగా 'సంక్రాంతి సంబురాలు'







**మొదటిపేజీ తరువాయి...** ప్రతి ఒక్కరూ కొత్త దుస్తులు ధరించి, ఇంట్లో తయారు చేసుకున్న పిండివంటలను బంధు మిత్రులకు తినిపించి పరస్పరం శుభాకాంక్ష లు తెలుపుకున్నారు.భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను పురస్కరించుకుని చిన్నా, పెద్ద అనే తేడా లేకుండా ఇంటిల్లిపాది అందరూ కలిసి మెలిసి మూడు రోజుల పాటు సరదా గా సంక్రాంతి సెలబ్రేషన్స్ జరుపుకున్నారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి తమ ఇంటి వద్ద పతంగులు ఎగుర వేశారు. గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ కుటుంబ సభ్యులతో కలిసి గాలి పటాలు ఎగుర వేశారు.ఆనందోత్సాహలలో మునిగిపోయారు. గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ మాట్లాడుతూ..మకర సంక్రాంతి పురస్కరిం చుకొని అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాల తో ఉండాలని కోరుకున్నారు. అదే విధంగా మల్కాజిగిరి, వినాయక్ నగర్, మౌలాలి డివిజన్ ల కార్పొ రేటర్ లు శ్రవణ్ కుమార్, క్యానం రాజ్యలక్ష్మి, గున్నాల సునీత శేఖర్ యాదవ్ లు సంక్రాంతి పర్వదినాన్ని తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా డివిజన్ ప్రజలకు, పార్టీ నాయకులు, కార్యకర్తలకు వారు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజే శారు. ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కు చెందిన బీజేపీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కోశాధికారి జీడి.బాలచందర్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సత్యనారాయణ, నోరి సత్య మూర్తి డివిజన్ ప్రజలకు సంక్రాంతి శుభా కాంక్షలు తెలిపారు.బీజేపీ మల్కాజిగిరి సీనియర్ నేతలు రాంబాబు, ప్రియతం రామకృష్ణ, ఆర్ కె. శ్రీనివాస్, డాక్టర్ నరసింహ గౌడ్, గౌలీకర్ ఆనంద్, గున్నాల చంద్రశేఖర్ యాదవ్, దొమ్మాటి సంతోష్ కుమార్, ఓం ప్రకాష్, అనిపెద్ది సాయిబాబు, మేకల మోహన్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మౌలాలి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్, మాజీ కౌన్సిలర్ పూలపల్లి రాముయాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పిట్టల శ్రీని వాస్, పిట్టల నాగరాజు,గున్నాల అరుణ్ గౌడ్, బాలరాజు గౌడ్, హమీద్, ఫరూక్, సంపత్ గౌడ్, వెంకటేష్, షకీల్, షేక్ జాన్ బీ, ధరణి కుమార్, నాగరాజు,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు భాగ్యానంద్ రావు, తోట నాగేష్, దుంబాల సత్తయ్య, ఉష శ్రీ, వంశీ ముదిరాజ్, ఇబ్రహీం,రెడ్డి ఆదినారాయణ ముదిరాజ్, గౌలీకర్ శైలేంధర్, బుద్ధి నర్సింగ్ రావు, గౌలీ కర్ దినేష్ కుమార్,సూర్య ప్రకాష్, నాగరాజు రాందాస్, బాలస్వామి, డివిజన్ లోని వివిధ కాలనీల అసోసియేషన్ సభ్యులను, ప్రజ లను కలిసి భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి తమ నివాసంలో సెలబ్రేషన్స్ జరుపుకున్నారు. సాయంత్రం పతంగులను ఎగర వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఈ మకర సంక్రాంతి అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, ప్రజలు అందరూ ఎల్లప్పుడూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.



# నగరంలో భారీగా చైనా మాంజాను పట్టుకున్న నగర టాస్క్‌ఫోర్స్ పోలీసులు...

**మొదటిపేజీ తరువాయి...** 148 మంది నిందితులను అదుపులోకి తీసుకోవడం జరిగిందని, సుమారు రూ.90లక్షల విలువగల 7334 బాబీన్ల చైనా మాంజాలను స్వాధీనం చేసుకున్నట్లు నగర టాస్క్‌ఫోర్స్ డి.సి.పి. వై.వి.ఎస్. సుధీంద్ర,అదనపు డి.సి.పి. అందె శ్రీనివాసరావులు తెలిపారు. చైనా మాంజావల్ల మూగ పక్షులకు,ప్రజలకు,పాదాచారులకు, వాహనాదారులకు ఏలాంటి ఆపాయం కలుగకుండా ఉండేందుకుగాను గత ఏడాది అక్టోబర్,1వ తేదినుంచి జనవరి,13వ తేదివరకు జంట నగరంలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిల్లో తమ ప్రత్యేక బృందాలు దాడులు నిర్వహించాయన్నారు. ఈ దాడుల్లో సౌత్ జోన్,సౌత్ ఈస్ట్ జోన్,సౌత్ వెస్ట్ జోన్,ఈస్ట్ జోన్,నార్త్ జోన్,సెంట్రల్ జోన్,వెస్ట్ జోన్‌లలో తమ ప్రత్యేక బృందాలు దాడులు నిర్వహించడం జరిగిందన్నారు.

# లక్ష డప్పులు వెయ్యి గొంతుల సభను విజయవంతం చేద్దాం

- **పలు రాజకీయ, కుల సంఘాల నేతల పిలుపు**
- **ఫిబ్రవరి 7 న జరిగే సభకు మా మద్దతు ఉంటుంది**
- **సభలో మేము కూడా పాల్గొంటాము : పలు రాజకీయ నేతలు**

మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 15) : ఎస్సీ వర్గీకరణే లక్ష్యంగా ఫిబ్రవరి 7 న హైదరాబాద్‌లో జరిగే లక్ష డప్పులు వెయ్యి గొంతుల సభలో మేము కూడా పాల్గొని సభను విజయవంతం చేస్తామని మాజీ ఎంపీపీ కొర్ర శ్రీనివాస్ నాయక్, మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ నాయకుడు నారి యాదయ్య, లచ్చిరామ్ నాయక్, మిద్దె శ్రీనివాస్ గౌడ్, కె రవి నాయక్‌తో పాటు ఎస్టీ, బీసీ కుల సంఘాల నేతలు, పలు రాజకీయ పార్టీల నేతలు పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని లోయపల్లిలో నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ జరగాలని, మేమంతా అండగా ఉంటామని అన్నారు. ఫిబ్రవరి 7 న హైదరాబాద్‌లో జరిగే లక్ష డప్పులు వెయ్యి గొంతుల సభలో కూడా పాల్గొంటామని తెలిపారు.

మెడికల్ సూపరింటెండెంట్, ఏ ఆర్ టి సెంటర్, జిల్లా ఆసుపత్రి కింగ్ కోఠి, హైదరాబాద్

**ప్రకటన**

**ఆర్ సి నంబర్ : 3083/ఏఆర్ టి/సిఎస్‌టి/టీఎస్ఏసిఎస్/2024 - 25**

దరఖాస్తు తేదీ : 16/01/2025 - 31/01/2025 సాయంత్రం 4:00 వరకు దరఖాస్తులను ఏ ఆర్ టి సెంటర్ నందు తీసుకోబడును.

1) ఒక మెడికల్ ఆఫీసర్ ఉద్యోగం

1) తెలంగాణ మెడికల్ కౌన్సిల్లో ఎంబిబిఎస్ రిజిస్టరై ఉండాలి
2) హెచ్ఐవి/ఎయిడ్స్ రంగంలో 3 సం. అనుభవం/1 సం. అనుభవం
3) వయోపరిమితి: 62 సం. వరకు
4) పురుషులు/స్త్రీలు
5) శాలరీ నెలకు రూ. 72000 /

★ పరీక్ష మరియు ఇంటర్వ్యూ నిర్వహించబడును మరియు వాటి గురించి తర్వాత తెలియజేయబడును. ఈ ఉద్యోగాలు పూర్తిగా నెలవారీ కన్సాలిడేటెడ్ చెల్లింపుతో కాంట్రాక్చువల్ ప్రాతిపదికపై ఉంటుంది

★ అభ్యర్థులు తమ దరఖాస్తులతో, పూర్తి వివరాలతో బయోడేటా ఫార్మెట్లో తెలపాలి.

సం/ - **మెడికల్ సూపరిండెంట్,**
జిల్లా ఆసుపత్రి కింగ్ కోఠి, హైదరాబాద్

# శిల్పారామంలో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు






కొండాపూర్,మేజర్ న్యూస్ : మాదాపూర్ శిల్పారామంలో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. నగరవాసులు అధిక సంఖ్యాలో పాల్గొని శిల్పారామా సంక్రాంతి సంబరాలు చేసుకున్నారు. పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన గంగిరెద్దులు, హరిదాసులు, బుడబుక్కల, జంగమదేవరులు, ఎరుకల సాని , సౌత్ జోన్ కల్చరల్ సెంటర్ వారు పంపించిన యక్షగానం, గారడీ గొంబె జానపద నృత్యాలు సందర్శకులను ఆకట్టుకున్నవి. కనుమ పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా బుధవారం శ్రీ





శ్రీనివాస సంస్థాన్ వారు మహిషాసుర మర్ధిని యక్షగానం, నాట్య గురువులు పద్మ కళ్యాణ్ గారి శిష్య బృందం వినాయక కౌతం, జయ జయ దుర్గే,గొబ్బియల్లో గొబ్బియల్లో, మరి మరి నిన్నే , నారాయణతే నమో నమో , అమ్మ ఆనంద దాయిని, కొలువైతివారంగా సాయి, జతిస్వరం, కాదనకుతూహల తిల్లాన మొదలైన అంశాలను డాక్టర్ జ్యోతి శేఖర్ , లహరి, తన్మయి, జానకి శృతి, త్రిపుర, శ్రీలత, అధ్య, సహస్ర, ఉదయశ్రీ, అవంతిక, వరుణ్య , లక్ష్మి మహిత, హాసిని తదితర కళాకారులు ప్రదర్శించి మెప్పించారు.

## సుల్తాన్‌బజార్ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో నేషనల్ రోడ్ సేఫ్ట్ వీక్ వారోత్సవాలపై అవగాహన సదస్సు-ర్యాలీ కార్యక్రమం




అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జి,మేజర్‌న్యూస్ః జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలను పురస్కరించుకుని ట్రాఫిక్ ఈస్ట్ జోన్ సుల్తాన్‌బజార్ ఏ.సి.పి. సంపత్‌కుమార్, సుల్తాన్‌బజార్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎన్.రాంబాబు ఆధ్వర్యంలో రోడ్డు సేఫ్ట్ వారోత్సవాల్లో భాగంగా బుధవారం కోఠి చౌరస్తావద్ద ప్రత్యేకంగా ఫుట్‌పాత్‌ల ఆక్రమణదారులతో,పాదచారుల భద్రత గురించి , ఏ.సి.పి. సంపత్‌కుమార్, ఇన్‌స్పెక్టర్ ఎన్. రాంబాబులు మాట్లాడుతూ పాదాచారులకోసం కేటాయించిన ఫుట్‌పాత్ స్థలాల్లో అక్ర మంగా వ్యాపార లావాదేవీలు నిర్వహించడంవల్ల, పాదాచారులు రోడ్డు ప్రమాదాలకు గురిఅయ్యే అవకాశం ఉందని,ఫుట్‌పాత్‌లను ఆక్రమించుకున్న వారిమీద కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఫుట్‌పాత్ స్థలాల్లో వాహనాలను పార్కింగ్‌చేసేవారిమీదకూడ కేసులు నమోదు చేస్తామని వారు హెచ్చరించారు. అంతకుముందు ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేకంగా ర్యాలీ నిర్వహించి, ఫుట్‌పాత్ వ్యాపారులకు తగిన అవగాహన కల్పించారు. రోడ్డు దాటేటపుడు,వాహనాల రాకపోకలు,అతివేగంగా వచ్చే వాహనాలను చూసి,జాగ్రత్తగా రోడ్డును దాటాలన్నారు. ఏమాత్రం నిర్లక్ష్యంగా రోడ్డుమీద నడిస్తే, రోడ్డు ప్రమాదాల బారిన పడేందుకు వీలుకలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్.ఐ.లు,ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

## జయగిరి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ నూతన కమిటీ నియామకం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: గౌతంనగర్ డివిజన్ పరిధిలోని జయగిరి లక్ష్మి నరసింహ స్వామి దేవాలయం ట్రస్ట్ బోర్డు చైర్మన్ గా బాల రాజుయాదవ్, సభ్యులుగా కొముర య్య మేకల రాము, పంతులు, రఘు, కిరణ్ చార్యులు నియమితులైనారు. మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆదేశాల మేరకు బుధవారం ఈవోలు రమా దేవి మోహన్ రెడ్డి లు సమక్షంలో నూతన కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. తాము చేస్తున్న సేవలను గుర్తించి, దేవాల య కమిటీ ఛైర్మన్, సభ్యులుగా పదవీ బాధ్య తలను అప్పగించినందుకు వారు, మల్కాజి గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరా వుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన దేవాలయ కమిటీ సభ్యులకు, కాంగ్రెస్ నాయకులు శుభాభినం దనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, డివిజన్ అధ్య క్షుడు వైనలా ప్రవీణ్ రామచందర్, కన్నెమల్ల నాగరాజు, ఫరీద్, గుండా నిరంజన్, సత్య నారాయణ, పరమేశ్,పాండు, సానాది శంకర్, కుట్టి శ్రీనివాస్ యాదవ్, శంకర్, గ్యార ప్రవీణ్, లక్ష్మణ్, యాదగిరి, సుమలతయాదవ్, విజ యలక్ష్మి, కనకలక్ష్మి, ఆశ, జన్నయ్య, దశరథ్, ప్రభాకర్, ఎండి యూసిన్ బాయ్,సాయి తది తరులు పాల్గొన్నారు

## సీనియర్ జర్నలిస్ట్ సంగమేశ్వర్ జన్మదిన సంబురాలు





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ సంగమేశ్వర్ జన్మ దిన వేడుక బుధవారం ఘనంగా జరుపుకు న్నారు. మల్కాజిగిరికి చెందిన పలువురు జర్నలిస్ట్ లు, మీడియా ప్రతినిధులు హాజరై ఆయన చేత కేక్ కట్ చేయించారు. ఆయన శ్రేయోభిలాషులు, సహచర మిత్రులు సంగమే శ్వర్ ను కలిసి కేక్ తినిపించి, హ్యాపీ బర్త్ డే సంగం అన్న అంటూ విషెస్ తెలియజేశారు. సంక్రాంతి పండుగ సెలవులు కావడంతో దూర ప్రాంతాలకు వెళ్లిన పలువురు జర్నలిస్ట్ లు, సోషల్ మీడియా ద్వారా ఆయనకు హార్ధి క జన్మదిన శుభాకాంక్షలు అందచేశారు. తన పుట్టినరోజు సందర్భంగా తనకు విషెస్ తెలి యజేసిన ప్రతి ఒక్కరికి సంగమేశ్వర్ కృతజ్ఞ తలు తెలిపారు.

## 'కొడిహళ్ళి'కి సాహిత్యస్పర్శ్ అవార్డు...



ముషీరాబాద్/ రవీంద్ర భారతి, మేజర్‌న్యూస్ : సాహితీవేత్త కొడిహళ్ళి మురళీ మోహన్‌రావుకు సాహిత్యస్పర్శ్ అవార్డు అందు కు న్నారు. బయో గ్రఫీ,ఆటోబయోగ్రఫీ విభాగంలో కొడిహళ్లి రచన 'పోరాట పథం' పుస్తకానికి ఈ పురస్కారం వచ్చింది. బెంగుళూరు విశ్వవి ద్యాలయం పూర్వ వీసీ ,పద్మభూషణ్ డా.హెచ్ నరసింహయ్య ఆత్మకథను కన్నడ నుండి తెలుగులోకి అను వాదం చేసారు.ది లిటరేచర్ టైమ్స్, ది ఫైనింగ్ లిటరేచర్ సంస్థలు నిర్వహించిన పోటీల్లో విజేతగా నిలిచారు కొడిహళ్ళి. ఈమేరకు ఆయన ఓ పత్రికాప్రకటనలో తెలిపారు.సికింద్రాబాద్ రైల్వేలో ఉద్యోగం చేస్తున్నారు. కొడిహళ్ళి.

## ఎన్వీ పుస్తకం ఆవిష్కరణ



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ :మరువంపుల మట్టితీగ ఎన్వీరఘువీర్ ప్రతాప్ కవిత్వంపై 60వ్యాసాలు సంపుటి పుస్తకాన్ని రవీంద్రభారతిలో డా.కేవీ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా 50మంది కవులు, రచయితలను సత్కరించారు.

## పతంగులు పంపణి చేసిన కాంగ్రెస్ నాయకులు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: సంక్రాంతి పండుగ ఉత్సవాలలో భాగంగా మౌలాలి డివిజన్ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్ శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హనుమాన్ నగర్ లో స్థానిక యువతకు ఆయన పతంగులు పంపణి చేసి, వారితో కలిసి గాలిపటం ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకు లు నరసింహ, మల్లేష్, శ్రీనివాస్, విజయ్, నాని, హరీష్, భాను, బబ్లు, భరత్, ముక్తార్, జగదీష్, తనీష్, నాని, హనీష్, రిషి, శివ, చిన్ను, అరవింద్, అభిలాష్, రమేష్, తేజ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మౌలాలి దర్గా ఉర్సు ఉత్సవాలు

**భక్తి శ్రద్ధలతో హజ్రత్‌అలీ జయంతి** **పాత బస్తీ నుండి సెహరాతో ఊరేగింపుగా తరలిన ముస్లింలు**











మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మహ్మద్ ప్రవక్త (హజ్రత్ మహ్మద్ ముస్తాఫా) అల్లుడు హజ్రత్ అలీ (జన్మదిన వేడుక) జయంతిని స్థానిక ముస్లీంలు భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపు కున్నారు. హజ్రత్ అలీ జయంతిని పురస్కరించుకొని ఓల్డ్ మౌలాలి దర్గా పరిసర ప్రాంతాలలో స్థానిక ముస్లీంలు కేక్ లు కట్ చేసి, ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. షియా తెగకు చెందిన ముస్లీంల ఇళ్లలలో హజ్రత్ అలీ జయంతి వేడుకల కోలాహలం అధికంగా కనిపించింది. ఐజెడ్ఎం కాంప్లెక్స్, మౌలాలి దర్గా తదితర ప్రాంతాలలో ముస్లింలు కేక్
కట్ చేసి, హజ్రత్ అలీ జై అంటూ నినాదాలు చేశారు. అనంతరం పుర వీధుల్లో ఊరేగింపు నిర్వహించి పంజాబాబా దర్శనానికి ముస్లీం సోదరులు మౌలాలి గుట్టకు చేరుకున్నారు. మౌలాలి గుట్టపై ఉన్న దర్గా అంతర్భాగంలోని హజ్రత్ అలీ ప్రార్ధన మందిరం వద్ద అధిక సంఖ్యలో షియా ముస్లింలు ప్రత్యేక ప్రార్ధనలు, జషన్ నిర్వహించారు. ఆనందోత్సాహల నడుమ కేక్ ను కట్ చేసి పంచి పెట్టారు. అర్ధరాత్రి నుండే మౌలాలి దర్గా పరిసరాల్లో హజ్రత్ అలీ జయంతి వేడుక కోలాహలం కనిపించింది. ఉర్సు ఉత్సవాలు సందర్భంగా మౌలాలి కమాన్, పాత మౌలాలిలోని దర్గా ఛిల్లా, దర్గా పరిసరాలన్నీ రంగు రంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు.

కన్నుల పండువగా ఉర్సు ఉత్సవాలు ....

మంగళవారం సాయంత్రం ఉర్సు ఉత్సవాల కు నగరంలోని పలు ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో హజరైన భక్తులు మౌలాలి గుట్ట వెనుక భాగంలోని ప్రగతినగర్, మహాత్మగాంధీ నగర్ నుండి నిర్మితమైన 'ర్యాంప్ రోడ్డు మార్గం ద్వారా గుట్టపైకి చేరుకున్నారు. మౌలాలి దర్గా ఉర్సు ఉత్సవాలకు పాత బస్తీ లోని పలు ప్రాంతాల నుండి షియా ముస్లిం లు 'సెహరా (పూల హారం)తో మౌలాలి దర్గా కు చేరుకున్నారు. వీరికి స్థానికులు, ప్రత్యేకం గా ఏర్పాటు చేసిన స్వాగత వేదికపై నిలబడి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆహుతులను పూలహారం, శాలువలతో ఘనంగా సన్మానించారు. ఉర్సు సందర్భంగా స్థానిక షియా ముస్లీంలు పాత మౌలాలిలో పెద్దఎత్తున అన్నదానం నిర్వహించారు. మౌలాలి బ్రిడ్జి, ఉప్పరిగూడ, కమాన్ బస్తీ, మౌలాలి చౌరస్తా, భరత్ నగర్, సాధు
లానగర్, పాత మౌలాలి తదితర ప్రాంతాలు ముస్లీంల రాకపోకలతో సందడిగా మారా యి. ఈ సందర్భంగా మల్కాజిగిరి పోలీసులు గట్టి బందో బస్తును ఏర్పాటు చేశారు. ఈ ఉత్సవాలలో కాంగ్రెస్ మౌలాలి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్, సీని యర్ నాయకులు గున్నాల అరుణ్ గౌడ్, మైనారిటీ నాయకులు రజాబాయ్, హుస్సేన్, అలీజాన్, ఇబ్రహ్మీం, అమీనుద్దీన్, ఎంఏఖుద్దూస్, ఇలియాస్, ఫరాజ్, షకిల్ తదితరులు పాల్గొన్నారు.





## చేనేతకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : డాక్టర్ చిక్కా దేవదాసు జాతీయ అధ్యక్షులు చేనేత వర్గాల చైతన్యవేదిక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి చేనేత పై చేనేత కార్మికులపై చిత్తశుద్ధి ఉంటే చేనేత ను జౌళి శాఖను విడదీసి చేనేతకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను వెంటనే ఏర్పాటు చేసి రెండు వేలకోట్లు బడ్జెట్లో ప్రవేశపెట్టి విడుదల చేయాలని చేనేత వర్గాలు చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ చిక్కా దేవదాసు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కొత్త పథకాలు ప్రవేశపెట్టకపోగా గతంలో ఉన్న పథకాల పేర్లు మార్చి కోతలు విధిస్తూ సంవత్సర కాలం గడుస్తున్న నేతన్నలకు ఉపాధి కల్పన కోసం మహిళల స్వయం సహాయక గ్రూపుల్లో ఉన్న మహిళలకు సంవత్సరానికి రెండు చీరల చొప్పున ఇస్తామని వాటిని తెలంగాణ రాష్ట్రములో నే ఉత్పత్తి చేయించి కార్మికులకు ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి ఈ పథకాన్ని ప్రారంభించ క పోవడం చేనేత కార్మికులను మోసం చేయడమే అని చిక్కా దేవదాసు ఆగ్రహం వ్యక్తం చేశారు.2024 ఏడాదిలోనే ఆర్థిక ఇబ్బందులకు తోడు ఉపాధి లభించక 27 మంది చేనేత కార్మికులు బలవన్మరణాలకు పాల్పడ్డారని బాధిత కుటుంబాలకు ఇప్పటివరకు ప్రభుత్వ సాయం అందలేదని చిక్కా దేవదాసు ఆవేదన వ్యక్తం చేశారు.చేనేత సహకార సంఘాలకు గత 11 సంవత్సరాలుగా ఎన్నికలు నిర్వహించకుండా టెస్కోకి పాలకవర్గాన్ని నియమించకుండా కాలయాపన చేయడం వల్ల సహకార సంఘాలు దెబ్బతిన్నాయని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహిస్తామని హామీ ఇచ్చి సంవత్సరం గడుస్తున్నా నిర్వహించ క పోవడం విడ్డూరంగా ఉందని చిక్కా దేవదాసు అన్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయకపోతే రాష్ట్రవ్యాప్త ఉద్యమాలు చేపడతామని చిక్కా దేవదాసు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు

**శాకాంబరీ రూపంలో దర్శనమిచ్చిన శారదాంబ**





నల్లకుంట, మేజర్ న్యూస్: సంక్రాంతి పర్వదినాన్ని ప్రజలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపుకున్నారు.దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి.నల్లకుంటలోని శంకరమఠంలో కొలువైన శారదాంబ అమ్మ వారు భక్తులకు శాకాంబరీ రూపంలో దర్శనమిచ్చారు.బస్తీలు, కాలనీలలోని విధుల్లో రంగు రంగుల రంగవల్లిలు పురివిప్పి పులకరింపచెసాయి.మహిళలు, యువతులు కన్నులపండువగా రంగవల్లులను తీర్చిదిద్దారు.వాటి మధ్య గొబ్బెమ్మలు పెట్టి, పసుపు కుంకుమలతో బొట్లు పెట్టి పూవులతో అలంకరించారు.ఆకాశంలో గాలిపటాలు నాట్యం చేశాయి, పిల్లలు,యువకులు, పెద్దలు ఆనందోత్సాహాలతో గాలిపటాలు ఎగురవేసి సంబరాలు చేసుకున్నారు.

## 2 పుస్తకాల ఆవిష్కరణ



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : వైజయంతి-జగన్నాథ పండితరాయలు నవలా సమాలోకనమ్ విహారి రచన, సప్తశతి -సప్తపదుల కవితాసంకలనం ,సుధామ సృజన, సందాకుడు విహారి(జీవిత సత్యాల ఆవిష్కరణ, సామాజిక బ్రతకు ఘటనల వ్యాఖ్యానం)-2 పుస్తకాల ఆవిష్కరణ రవీంద్రభారతిలో జరిగింది. డా.కేవీ రమణాచారి ఆవిష్కరించారు. డా.వై.రామకృష్ణారావు, జి.వల్లీశ్వరి, సింహప్రసాద్, సీఎస్ రాంబాబు -సాహితీవేత్తలు అతిథులుగా పాల్గొన్నారు.

## సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నియంత్రణకు పూనుకోవాలి



**ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్, డెవలప్మెంట్ కౌన్సిల్**

హైదరాబాద్,మేజర్ న్యూస్ : పర్యావరణ పరిరక్షణ కు తీవ్ర హాని కలిగించే, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను రాష్ట్రంలో పూర్తి స్థాయిలో నిషేదించాలని, ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్, డెవలప్మెంట్ కౌన్సిల్. తెలంగాణ సర్కారుకు మరోమారు విజ్ఞప్తి చేసింది. ముఖ్యంగా ప్లాస్టిక్ క్యారీ బ్యాగులతో ప్రకృతి విధ్వసం జరుగుతోందని కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షులు రంగయ్య బుధవారం విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. లక్షా 50 వేల కోట్లతో మూసీనది ప్రక్షాళన, చెరువుల పరిరక్షణకు హైడ్రా లాంటి ప్రత్యేక చట్టం తో సాహసో పేత నిర్ణయాలు తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్, సింగిల్ యూజ్ అనర్ధాలపై దృష్టి సారించకపోవడం అత్యంత బాధాకరమన్నారు. సమస్యను అధికారులే సరిగ్గా అర్ధం చేసుకోలేకపోతున్నారనే సందేహం కలుగుతోందని, రంగయ్య పేర్కొన్నారు. కనీసం కొత్త సంవత్సరంలో, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను భేషరతు గా నిషేదించాలని కోరారు. ,ఇటీవల ఇదే విషయమై తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్య కార్యదర్శి రవి గుగులోతు ను కలిసి వివరించగా, సింగిల్ యూజ్ వాడకాలపై, అమ్మకాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామన్నారని, అయితే నిషేధం మాత్రమే నిజమైన పరిష్కారమని, ముఖ్యమంత్రి దృష్టి సారించాలని ప్రత్యేకంగా రంగయ్య విజ్ఞప్తి చేశారు.

## ప్రతి నిరుపేదని ఆదుకోవడమే నా లక్ష్యం

### - కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముదిరాజ్ రమేష్



**కోయిలకొండ మేజర్ న్యూస్:** గ్రామ గ్రామాల్లో ఉన్న నిరుపేదలకు ఏ సమస్య వచ్చినా ఆదుకోవడానికి తమ వంతు కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముదిరాజ్ రమేష్ తెలిపారు. మండలంలో ఉన్న పెరికివీడ్ గ్రామపంచాయతీ లోని నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆయన తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మౌలిక వసతులు అందించి ఆదుకోవడం జరిగిందని ఆయన తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యపాల్ రెడ్డి, ధన్ పల్ రెడ్డి, పెర్కివీడ్ శ్రీను పాల్గొన్నారు.

## కందేన్‌పల్లిలో క్రికెట్ టౌర్న మెంటు

### -ప్రైజెస్ అందించిన మాజీ ఎంపిటిసి అంజి



**దామరగిద్ద మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కందేన్ పల్లి గ్రామంలో సంక్రాంతి సందర్భంగా 13వ తేదీ నుండి మూడు రోజులపాటు క్రికెట్ టోర్నమెంట్ పోటీలను మాజీ ఎంపీటీసీ అంజి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది విజేతలకు మొదటి బహుమతి కెప్టెన్ నవీన్ కుమార్ టీం అదేవిధంగా రెండవ బహుమతి నగేష్ గౌడ్ టీం బహుమతులు అందించి వారిని అభినందించారు కార్యక్రమంలో ఆయా గ్రామాల యువకులు క్రీడల్లో పాల్గొన్నారు

## మలాల రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్‌ను సన్మానించిన యువకులు



**.దామరగిద్ద మేజర్ న్యూస్:** జాతీయ మలాల ఐక్య వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ ను మండల యువకులు పుట్టి అంజి శ్రావణ్ వ్యవసాయ విస్తరణ అధికారి అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం జిల్లా నాయకులు సెలెట్ నరేష్ అదేవిధంగా గ్రామ యువకులు శాలువాతో ఘనంగా సన్మానించారు కార్యక్రమంలో గ్రామ యువకులు పాల్గొన్నారు

## స్పెషల్ బస్సు పేరిట నార్మల్ బస్సులో టికెట్ తీస్తే ఆర్టీసీ అధికారులు జాగ్రత

### -రఘువీర్ యాదవ్ అడ్వకేట్ ఆర్టీసీ అధికారులకు హెచ్చరిక



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** హిందూ పండుగలకు ప్రయాణికుల కోసం వేసిన స్పెషల్ బస్సులలో మామూలు టికెట్ కన్నా మూడింతలు టికెట్ ధరలు పెంచి ప్రయాణికుల పైన భారం మోపి అక్రమంగా వసూలు చేస్తున్నారని అదే అదునుగా చూసుకొని ఆర్టీసీ అధికారులు నార్మల్ బస్సుల్లో కూడా స్పెషల్‌బస్సు టికెట్ తీస్తున్నట్లు మా దృష్టికి వచ్చిందని న్యాయవాది రఘువీర్ యాదవ్ ఆర్టీసీ అధికారులకు బుధవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. అలాంటి పొరపాటు ఆర్టీసీ అధికారులు చేస్తే వారిని వదిలి పెట్టే ప్రసక్తి లేదని అవసరమైతే కోర్టు మెట్లు ఎక్కడం తప్పదని కావున ఆర్టీసీ అధికారులు అలాంటి తప్పు చేయకుండా ప్రయాణికులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలని సూచించారు. జిల్లాలో ఏ బస్సు డిపో నుండి నడిచే బస్సులలో పొరపాట్లు జరుగుతే ఆర్టీసీ అధికారులపై ఉపేక్షించేదిలేదని మా దృష్టికి వస్తే తీవ్ర పరిమాణాలు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు.

## పేకాట రాయలను పట్టుకున్న పోలీసులు



**అలంపూర్ మేజర్ న్యూస్ :** మండలపరిధిలోని మాన్దొడ్డి గ్రామా సమీపంలో పేకాట స్థావరాలపై రాజోలి పోలీసులు దాడులు చేసి పట్టుకున్నారని రాజోలి ఎస్ఐ జగదీష్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం రాజోలి మండల పరిధిలోని గ్రామంలో పేకాట ఆడుతున్న 8 మందిలో ఇద్దర్నీ పట్టుకోవడం జరిగిందని మిగతా ఆరుగురు వ్యక్తులు పరారయ్యారని పట్టుబడిన వారి నుండి 6100 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై జగదీష్ తెలిపారు.

# కేపీఎల్‌లో రాంసింగ్ నాయక్ తాండ ఘన విజయం

## -హొరా హొరీగా తలబడిన రాంసింగ్ నాయక్ తాండ కోళ్లగుట్ట తాండ జట్లు



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కోళ్లగుట్ట తాండ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు వద్యవత్ భాస్కర్ నాయక్ తన తమ్ముడైన కీర్తిశేషులు వద్యవత్ లక్ష్మణ్ నాయక్ స్మారకార్థం నిర్వహించిన కేపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ ఈనెల10వ,తేదీ నుండి14వ,తేదీ వరకు నాలుగు రోజులుగా 30 క్రికెట్ టీములు పాల్గొనగా,ఫైనల్లో రాంసింగ్ నాయక్ తాండ,కోళ్లగుట్టతాండ టీములు హొరా హొరీగా ఆడి చివరగా రాంసింగ్ నాయక్ తాండ జట్టు మొదటి స్థానంలో, కోళ్లగుట్ట తాండ రెండో స్థానంలో నిలిచింది.క్రికెట్ టోర్నమెంట్ ముగింపు సభకు నవాబుపేట్ ఎస్ఐ విక్రమ్,లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విస్లావత్ చందర్ నాయక్ లు పాల్గొని విజేతలకు బహుమతులు ప్రధానం చేసినారు. నవాబుపేట్ ఎస్ఐ విక్రమ్ మాట్లాడుతూ యువత క్రీడలతోపాటు జీవితంలో తమ కాళ్ళపై తాము నిలబడే ఆటను ఎంచుకొని ఉద్యోగంలో స్థిరపడాలని అన్నారు.యువత సమాజంలో చెడు వ్యసనాలకు పోకుండా గ్రామానికి స్ఫూర్తిగా ఉండాలని అన్నారు. కీర్తిశేషులు లక్ష్మణ్ నాయక్ జ్ఞాపకార్థం వారి సోదరుడు భాస్కర్ నాయక్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని అన్నారు.లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విస్లావత్ చందర్ నాయక్ మాట్లాడుతూ ఒకప్పుడు లంబాడి తండాలలో ఎంతోమంది యువత విద్యకు దూరంగా ఉండేవారని,భారత రాజ్యాంగంలో డాక్టర్ బాబాసాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించిన హక్కుల వల్ల,రిజర్వేషన్ వల్ల ప్రతి లంబాడి తండాలో ప్రతి విద్యార్థి పైచదువులు చదివి ఉన్నత స్థానంలో నిలుస్తున్నారని అన్నారు. విద్య ద్వారానే మన తలరాతలు మారుతాయని అన్నారు.ప్రథమ స్థానములో నిలిచిన రాంసింగ్ నాయక్ తాండ జట్టుకు12,500 నగదుతో పాటు టోపీని అందించడం జరిగింది.రెండవ బహుమతి కోళ్లగుట్ట తండా జట్టుకు6,500 నగదుతో పాటు ట్రోఫీని అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేతావత్ శంకర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కేతావత్ భాస్కర్ నాయక్,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కొల్లూరు ఖాజా మైనోద్దీన్,అమ్మాపూర్ మాజీ నరసింహులు గురుకుంట రాజశేఖర్,పోమాల నరేష్,లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు వద్యవత్ తులసి రామ్ నాయక్,మండల అధ్యక్షులు మూడవత్ సంతోష్ నాయక్,ప్రధాన కార్యదర్శి మంగేష్ నాయక్ మహ్మద్ కేతావత్ గోపాల్ నాయక్,దేశ్యా నాయక్,ప్రకాష్ నాయక్,అంతయ్య,బి.జంగయ్య,గౌరయ్య,వివిధ పార్టీల నాయకులు,మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, యువత, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి : సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి,ఆంజనేయులు




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఈనెల 25 నుండి 28వ తేదీ వరకు సంగారెడ్డి లో జరగనున్న సిపిఎం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి, ఆంజనేయులు తెలిపారు. ఆదివారం పట్టణంలోని సిపిఎం కార్యాలయం వద్ద మహాసభల వాల్ పోస్టర్ ను విడుదల చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మహాసభ సందర్భంగా సిద్దిపేటలో మొదటి రోజు ప్రజాప్రదర్శన భారీ బహిరంగ సభ నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో రాష్ట్రంలో చేపట్టిన ప్రజా ఉద్యమాలు సాధించిన విజయాలపై మహాసభలో చర్చించి భవిష్యత్తు కార్యాచరణ పై నిర్ణయం తీసుకుంటారన్నారు, మహాసభలకు ముఖ్య అతిథులుగా పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు బృందాకరత్ బివి, రాఘవులు హాజరైతారని అన్నారు. మహాసభలకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సి. ఆంజనేయులు, రంగారెడ్డి జిల్లా నాయకులు కానుగుల వెంకటయ్య, పార్టీ నాయకులు బొల్లె జగన్, లక్ష్మి, బక్కయ్య, మహేష్ తదితరులు ఉన్నారు.

## రాజ్యాధికారమే అంతిమ లక్ష్యం - బిఎస్పీ జిల్లా అధ్యక్షులు ఆకేపోగు రాంబాబు



**అలంపూర్ మేజర్ న్యూస్ :** రాజ్యాధికారమే అంతిమ లక్ష్యమని జోగులాంబ గద్వాల జిల్లా బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు అన్నారు. మహనీయుల సిద్ధాంతను భవిష్యత్ తరాలకు ఇవ్వాలని అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జన కళ్యాణ్ దివస్ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో పార్టీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీని నిర్వహించడం జరిగిందన్నారు. బైక్ ర్యాలీ వైఎస్ఆర్ చౌరస్తా నుండి డాక్టర్ అంబేద్కర్ విగ్రహం వరకు సాగిందన్నారు. ర్యాలీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు ప్రారంభించారు. అంబేద్కర్ విగ్రహం దగ్గరకు చేరుకున్న అనంతరం అంబేద్కర్ విగ్రహంకు పులమాల వేసి నివాళి అర్పించారు. జన కళ్యాణ్ దివస్ (బిఎస్పీ చీఫ్ బెహన్ మాయావతి జన్మదినం) సందర్భంగా కేక్ కట్ చేసి అనంతరం స్వీట్లు పంచుకున్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మణి కుమార్, ప్రధాన కార్యదర్శి రేపల్లె రాజు,జిల్లా కార్యదర్శి వెంకటేష్ నాయక్, గద్వాల నియోజకవర్గ ఉపాధ్యక్షుడు సవారన్న, అలంపూర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కోళ్ల మోహన్ రాజు,మల్దకల్ మండల ప్రధాన కార్యదర్శి రామ్ పోగు నరేష్ కుమార్, ఆకేపోగు లక్ష్మన్న, ఆకేపోగు భాస్కర్, కాశపోగు నాగరాజు, ఎస్. ఉపేందర్, దేవన్న, శాంతి రాజు, ఎర్రన్న, జయరాం, తీమోతి, జమ్మన్న, చరణ్,ఆకేపోగు సురేష్, ఆకేపోగు నగేష్, రాఘవేందర్, రాముడు, ఇతరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ యువ నాయకుని ఔదార్యం



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి,మాజీ డిసిసి అధికార ప్రతినిధి,కాంగ్రెస్ పార్టీ మండల ఇన్చార్జి జనంపల్లి దుష్యంత్ రెడ్డిలను స్ఫూర్తిగా తీసుకొని పోమాల్ గ్రామంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కొండుటి నరేష్ పో మాల్ గ్రామంలో"సంక్రాంతి ముగ్గుల పోటీలు"వాలీబాల్ పోటీలు"నిర్వహించి విజేతలకు నగదు బహుమతిని అందించి తన ఔన్నత్యాన్ని చాటుకున్నాడు,ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందించటానికి ముఖ్య అతిథిగా మండల మార్కెట్ కమిటీ చైర్మన్ హరలింగం హాజరైనారు,ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ హరలింగం మాట్లాడుతూ సంక్రాంతి పండగను పురస్కరించుకొని ఇలాంటి హ్లాద కరమైన పోటీలు నిర్వహించినందుకు కొండుటి నరేష్ ను అభినందిస్తూ, గ్రామాలలో పండగల సందర్భంగా క్రీడా పోటీలు గాని ముగ్గుల పోటీలు గాని నిర్వహించడం వలన మన గ్రామం అంతా ఒక్కటే అనే ఐక్యమత్యం పెరుగుతుందని,ఇలాంటి స్ఫూర్తిదాయక పోటీల వల్ల భావితరాలకు మార్గదర్శకంగా ఉంటుందని, ప్రతి వ్యక్తి లోపల ఉన్నటువంటి కళా నైపుణ్యాలను వెలికితీయడానికి ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహించాలని,ఈ పోటీలలో పాల్గొన్న పోమాల్ సోదరీమణులందరూ చక్కటి ప్రతిభ కనబరిచారని,బహుమతులు వచ్చిన వారే గొప్పవారు కాదని, పోటీల్లో పాల్గొన్న వారందరూ గొప్పవారేని పేర్కొన్నారు,సంక్రాంతి ముగ్గుల పోటీలలో 1వ, బహుమతి బుడ్డోళ్ల దీపిక,2వ,బహుమతి గొడుగు నర్సమ్మ,3వ,బహుమతి కోత్కోళ్ల శ్రద్ధ,4వ,పిడుగు స్వాతి, 5వ,ఇట్యాల నవనీత,6వ,ఉషమ్మగారి ఉమామహేశ్వరి లకు చైర్మన్ నగదు బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పంతులు నారాయణ గౌడ్, ఇట్యాల రాంచెంద్రయ్య,మందుల నర్సయ్య, కుక్కింద రాములు, వడ్ల శ్రీను,మందుల యాదయ్య, దేవునిపల్లి కుమార్,బుడ్డోళ్ల గోపాల్,కొండన్నోళ్ల నర్సిములు, దేవునిపల్లి చెంద్రయ్య,కొండన్నోళ్ళ అంజయ్య, పిడుగు మచ్చేందర్,పిడుగు సంధ్యారాణి, పత్తేపురం యశోద, సల్కెరవి, దార రాము, ఇట్యాల కేశవులు, చింతకింది బచ్చయ్య,జాజిమొగ్గ కృష్ణయ్య, గొడుగు రామకృష్ణ ,బుడ్డోళ్ల వెంకటేష్, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేటలో సంక్రాంతి వేళ రంగురంగు ముగ్గులతో మురిసిన ముంగిల్లు

**నారాయణపేట మేజర్ న్యూస్:** సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని గీత మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో మంగళవారం సిబ్బందికి రంగవల్లికల పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు ప్రముఖ శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ విశ్వనాథ్ స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ గీత బహుమతులను అందించారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గొన్నారు.





# 2030 నాటికి పసుపు ఎగుమతులను ఒక బిలియన్ డాలర్లకు పెంచాలని లక్ష్యం : ఐసీఆర్ఐఈఆర్

**- ఆమ్వే నివేదిక విడుదల - పసుపు ఉత్పత్తి స్థిరీకరణకు, రైతుల సాధికారతకు చర్యలు అవసరం**




హైదరాబాద్, మేజర్ న్యూస్: దేశంలో కీలకమైన పసుపు కేంద్రాలలో ఒకటైన నిజామాబాద్‌లో పసుపు బోర్డు కార్యాలయాన్ని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ లాంఛనంగా ప్రారంభించారు. కొత్త బోర్డు 2030 నాటికి పసుపు ఎగుమతులను ఒక బిలియన్ డాలర్లకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇండియన్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఆన్ ఇంటర్నేషనల్ ఎకనామిక్ రిలేషన్స్ (ఐసీఆర్ఐఈఆర్), ఆమ్వే ఇండియా ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ పసుపు రైతులు ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరిస్తూ.. ప్రపంచ పసుపు మార్కెట్‌లో భారతదేశ స్థానాన్ని పెంపొందించడానికి వ్యూహాత్మక రోడ్‌మ్యాప్‌ను అందించారు. 'మేకింగ్ ఇండియా ది గ్లోబల్ హబ్ ఫర్ టర్మరిక్' పేరుతో సంయుక్త నివేదికను విడుదల చేశారు. ఈ నివేదికలో ముఖ్యాంశాలు.. పసుపు గ్లోబల్ మార్కెట్‌లో 2020లో యూఎస్డీ 58.2 మిలియన్ల విలువ కలిగిన ఈ మార్కెట్ 2028 నాటికి 16.1 శాతం సీఏజీఆర్ పెరగనుంది. భారతదేశంలో పసుపు ఉత్పత్తి 2023-24లో 297,460 హెక్టార్లలో పసుపు సాగు చేసి 1,041,730 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అంచనా ఉంది. పసుపు ఉత్పత్తిని స్థిరంగా ఉంచడం, రైతులకు శక్తివంతమైన సాధనాలు అందించడం కోసం నిర్ణీత చర్యలు అవసరమని నివేదిక స్పష్టం చేసింది.

రైతుల సమస్యలపై దృష్టి పెట్టి, పరిష్కార మార్గాలను ఈ నివేదిక సూచించింది. మూడో పక్ష ఆర్గానిక్ సర్టిఫికేషన్ రైతులకు మెరుగైన ధరలు అందించే అవకాశం కలిగించినప్పటికీ, ఇది ఖరీదైనది. సబ్సిడీ అందుబాటులో లేదు. అందువల్ల, నివేదిక మూడో పక్ష ఆర్గానిక్ సర్టిఫికేషన్‌పై సబ్సిడీ ఇవ్వాలని, నియంత్రణ సంస్థలను సరళతరం చేయాలని, ఎగుమతులను ప్రోత్సహించేందుకు పరస్పర గుర్తింపు ఒప్పందాలను సంతకం చేయాలని సూచించింది. ప్రపంచవ్యాప్తంగా అధిక కర్కుమిన్ (5 శాతానికి పైగా) కలిగిన పసుపు డిమాండ్‌లో భారతదేశం కేవలం 10 శాతం మాత్రమే సరఫరా చేస్తుంది. అధిక కర్కుమిన్ కలిగిన వర్గాలను అభివృద్ధి చేయడానికి ఆర్%డ%డీ అవసరమని నివేదిక సూచించింది. ఈ వర్గాలను గ్లోబల్ ప్లాట్‌ఫారమ్‌లలో మార్కెట్ చేయడం ద్వారా భారత ఎగుమతులను పెంపొందించవచ్చు.

భారతదేశానికి 6 జీఐ ఉత్పత్తులు ఉన్నప్పటికీ, ఇంకా అధిక కర్కుమిన్ (5 శాతం పైగా) ఉత్పత్తులకు జీఐ పొందే అవకాశముందని నివేదిక పేర్కొంది. ఈ సందర్భంగా ఐసీఆర్ఐఈఆర్ డైరెక్టర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ డాక్టర్ దీపక్ మిశ్రా మాట్లాడుతూ 2020 నాటికి భారత పసుపు ఎగుమతులు ఒక బిలియన్ డాలర్లకు చేరతాయని వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ అంచనా వేసిందన్నారు. ఈ లక్ష్యానికి మద్దతుగా ప్రభుత్వం జాతీయ పసుపు మండలిను ఏర్పాటు చేసిందన్నారు. భారతదేశం గ్లోబల్ పసుపు ఉత్పత్తి, ఎగుమతుల్లో తన స్థానాన్ని బలోపేతం చేయడానికి మా నివేదిక లక్ష్యాలకు అనుగుణంగా సిఫారసులు చేసిందని తెలిపారు.

ఈ సందర్భంగా డాక్టర్ అర్పిత ముఖర్జీ మాట్లాడుతూ ఈ నివేదిక లక్ష్యం.. పసుపు, పసుపు ఉత్పత్తుల అభివృద్ధి, పెరుగుదలపై దృష్టి సారిస్తుందన్నారు. భారతదేశాన్ని గ్లోబల్ పసుపు ఉత్పత్తి, ఎగుమతి కేంద్రంగా చేయడంలో సహాయపడుతుందని తెలిపారు.

ఈ సందర్భంగా ఆమ్వే ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ రాజనీష్ చోప్రా మాట్లాడుతూ ఈ నివేదిక రైతులు, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు, కంపెనీలు, పాలసీ మేకర్స్ అభిప్రాయాలను ఆవిష్కరించిందన్నారు. పసుపు పరిశ్రమలో ప్రస్తుత పరిస్థితులు, భవిష్యత్ అవకాశాలను విశ్లేషించిందని తెలిపారు. ఆహార భద్రతను పోషక భద్రతతో అనుసంధానం చేయడం, పసుపును న్యూట్రాస్యూటికల్‌గా వినియోగంలో వైవిధ్యాన్ని పెంచడం ద్వారా భారత ఎగుమతులను పెంచడంలో ఈ నివేదిక ప్రభుత్వ లక్ష్యానికి తోడ్పడుతుందని పేర్కొన్నారు. నివేదిక విడుదల అనంతరం 'పసుపు విలువ జోడించిన ఉత్పత్తులలో భారతదేశ ఆధిక్యతను భద్రపరచడం' అనే అంశంపై ఆసక్తికరమైన ప్యానల్ చర్చ జరిగింది. ఈ చర్చకు రామకృష్ణన్ మేనేజింగ్ డైరెక్టర్, ప్రైమస్ పార్టనర్స్‌లో సస్టైనబిలిటీ, వ్యవసాయ ప్రాక్టీస్ హెడ్, మోడరేటర్‌గా వ్యవహరించారు. డాక్టర్ ప్రభాత్ కుమార్, హార్టికల్చర్ కమిషనర్ (ఎన్బీఎం%డ% సీఈవో సీడీబీ, ఈడీ (ఎన్బీబీ)), వ్యవసాయ, రైతు సంక్షేమ విభాగం, డాక్టర్ జయంత్ దాస్‌గుప్తా, భారతదేశ డబ్ల్యుటీఓ మాజీ రాయబారి ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ చర్చలో పలు రంగాల నిపుణులు పాల్గొన్నారు.. దేవజిత్ ఖౌండ్, ప్రిన్సిపల్ ఎకనామిక్ అడ్వైజర్, వ్యవసాయ, రైతు సంక్షేమ విభాగం. డాక్టర్ సీమా పురి, పూర్వ ప్రొఫెసర్, హోం ఎకనామిక్స్ ఇనిస్టిట్యూట్, ఢిల్లీ విశ్వవిద్యాలయం. డాక్టర్ సౌవిక్ దత్తా, అసిస్టెంట్ ప్రొఫెసర్, ఇంద్రప్రస్థ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐఐఐటీ), ఢిల్లీ. విరాట్ బహ్రీ, జాయింట్ డైరెక్టర్, సెంటర్ ఫర్ అడ్వాన్స్‌డ్ ట్రేడ్ రిసెర్చ్, ట్రేడ్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (టీపీసీఐ). భారత ప్రభుత్వంలోని నీతి ఆయోగ్ సభ్యుడు రమేష్ చంద్ ముఖ్యోపన్యాసాలతో కార్యక్రమం ప్రారంభమైంది.

## గానుగాపూర్‌లోని శ్రీదత్తాత్రేయుడి ఆలయాన్ని దర్శించుకున్న నాల్గవ తరగతి సంఘం జిల్లా అధ్యక్షులు వర్కల సత్యనారాయణ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః పౌర్ణమిని పురస్కరించుకుని తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం హైదరబాద్ జిల్లా అధ్యక్షులు వర్కల సత్యనారాయణ ప్రత్యేకంగా గానుగపూర్‌లోని చారిత్రాత్మకమైన శ్రీదత్తాత్రేయుడి ఆలయాన్ని సందర్శించి, అక్కడి ఆలయంలో ఆయన స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,స్థానిక సాధువునుంచి ఆశీర్వాదం తీసుకున్నారు.

## ఘనంగా నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు వర్కల సత్యనారాయణ జన్మదినోత్సవ వేడుకలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃతెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు వర్కల సత్యనారాయణ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం ఉప్పుగూడ ఆశోక్‌నగర్‌లోని వర్కల సత్యనారాయణ నివాసంలో జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్,రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ దాసయ్య,రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఖాదర్ బిన్ హసన్,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరి ధన్‌రాజ్‌లు పాల్గొని,వర్కల సత్యనారాయణకు శాలువాకప్పి,ఆయనచేత ప్రత్యేకంగా కేక్‌ను కట్ చేయించి, కేక్‌ను తినిపించి, జన్మదినోత్సవ శుభకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అందరికి వర్కల సత్యనారాయణ ప్రత్యేకంగా సంక్రాంతి పండుగ శుభకాంక్షలు తెలియజేశారు.

## సత్యం కరుణతో ప్రయోగించి నప్పుడు కత్తి కంటే కలం గొప్పది

ఆల్వాల్, మేజర్ న్యూస్ :మాతమహాత్మా గాంధీస్వరాలకువాస్తవిక అంశాలకు అక్షర రూప మీవ్వం డి, .... సామాజిక న్యాయనికి దోహదం చేయండి,...మార్పును విశ్రుతం చేయండి. స్వచ్ఛందంగా మేలైన సమ సమాజ నిర్మాణానికి సహకరించండి. ( బీ థ వాయిస్ ఫర్ థ వాయిస్ లెస్,). ఈ గొప్ప లక్ష్య సాధనకు కలాలను,గళలను దోపి డీ వ్యవస్థపైన ఎక్కు పెడుతారని బుజు పట్టిన దూలిని కలాలతో దులిపి వేసి, తాడిత, పిడిత,నీరుపేదల,ఆదివాసుల, అణగారిన ప్రజల హక్కులను కాపాడు తారని వీరికి జరిగే అన్యాయాలను,అక్ర మాలను,దౌర్జన్యాలను, అత్యచారాలను పసి కూనలపై అగత్యాలను,మానబంగాలను, దోపిడిలను మీ కలాలతోని గురి పెట్టి వీరిని కాపాడుతారని మీ కలాలకు న్యాయం చేస్తారని అణగారిన ప్రజల హ క్కుల పోరాట కమిటి గద్దర్ అభిమాను ల సంఘం,జజ్జనక కళా మండలి, తెలం గాణ అంబేద్కర్ యువజన సంఘాలు కోరుచున్నవి.

## విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న బైక్...వ్యక్తి మృతి



చందానగర్,మేజర్ న్యూస్ : విద్యుత్ స్తంబాన్ని ఢీకొట్టి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. భార్య,పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఫ్రాంక్ లీన్ ఫెలిక్స్ %హా/శీ% ఆల్బర్ట్ ఎర్నెస్ట్ ఫెలిక్స్, వయస్సు: 27 సంవత్సరాలు,జిమ్ ట్రైనర్ గా పనిచేస్తూ బిహెచ్ఈఎల్ %ు.చీశీ.312/ూ%, లో నివాసం ఉంటున్నాడు. సంక్రాంతి పండుగ సందర్భంగా తన స్నేహితులు వంశీ, ప్రకాష్ ఇంటికి వెళ్లాడు. అక్కడ వారు వైన్ తాగారు. మద్యం తాగి ఉండడంతో అతని స్నేహితులు ఫెలిక్స్ ను డ్రాప్ చేస్తామని చెప్పారు. అతను వినకుండా తన వాహనంపై నెంబరు %ూ15ఖీఖీ%2906 పై బయలుదేరి కోకాపేట నుండి ఇంటికి తిరిగి బయలుదేరాడు. మార్గమధ్యంలో నల్లగండ్ల సమీపంలోని అపర్ణ వద్ద ఉన్న స్తంభానికి ఢీకొట్టడంతో తలకు బలంగా తగలడంతో స్థానికులు నల్లగండ్ల సిటిజన్ ఆస్పత్రికి తరలించారు.కాగా అతను చికిత్స పొందుతూ మృతి చెందాడని వైద్యులు ధ్రువీకరించారు.దీంతో భార్య ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని చందానగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

### మధ్వసమాఖ్య ఆధ్వర్యంలో

## వధూవర పరిచయ వేదిక

హైదరాబాద్,మేజర్ న్యూస్ : ఆంధ్ర మధ్వసమాఖ్య ఈనెల 19వ తేదీ ఆదివారం రాజమండ్రిలో వధూవర పరిచయ వేదిక నిర్వహిస్తోంది. మల్లిగ సత్రంలో ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభమయ్యే ఈ వివాహ పరిచయ వేదికకు ప్రముఖ ఆడిటర్ అంగర లక్ష్మీనరసింహారావు అధ్యక్షత వహిస్తారు. కానుగోవి వాసుదేవాచార్యులు వధూవరుల బుక్ లెట్ ను ఆవిష్కరిస్తారు. ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన మధ్వ వధూవరులు తమ తల్లిదండ్రులతో వచ్చి ఈ పరిచయ వేదిక కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా మధ్వ సమాఖ్య ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేసింది.

## నూతన సంవత్సరంలో ముదిరాజ్‌ల సమస్యలపై పోరాడుతా

**- ముదిరాజ్ కార్పోరేషన్ ఛైర్మెన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్**

గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 15) :

నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని రాష్ట్ర ముదిరాజ్ కార్పోరేషన్ ఛైర్మెన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. నూతన సంవత్సర ముదిరాజ్ సంఘం క్యాలెండర్‌ను ముదిరాజ్ కార్పోరేషన్ ఛైర్మెన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నూతన సంవత్సరంలో ముదిరాజ్‌ల సంక్షేమానికి, అభివృద్ధికి చొరవ చూపుతానని వివరించారు. ప్రభుత్వం ముదిరాజ్‌ల సంక్షేమానికి కట్టుబడి ఉందని వివరించారు. అందులో భాగంగానే ప్రత్యేకంగా ముదిరాజ్ కార్పోరేషన్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో ముదిరాజ్‌లకు అండగా నిలుస్తుందని వివరించారు. తాను స్వయంగా ముదిరాజ్‌ల సంక్షేమానికి కృషి చేస్తున్నానని వివరించారు. ఎప్పటికప్పుడు ముదిరాజ్‌ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి ఓ వారధిలా పని చేస్తానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## ఆల్వాల్‌లో మా తెలంగాణ టివి వీడియో జర్నలిస్ట్ మృతి



ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఆల్వాల్ లో గత పడి సంవత్సరాలుగా మా తెలంగాణ టి. వి. లో వీడియో జర్నలిస్టుగా పని చేస్తున్న తంగలపల్లి నాగరాజు గుండె పాటుతో మరణించారు. అతని వయస్సు 42 సంవత్సరాలు కాగా అతనికి భార్య రాజ్యం లక్ష్మి, కుమారుడు బద్రీనాథ్, కూతురు నవ్యశ్రీ ఉన్నారు. అందరు జర్నలిస్టు మిత్రులతో చనువుగా వుంటూ ఎలాంటి వివాదాలకు తావివ్వకుండ వృత్తికి ప్రాధాన్యాటానిచ్చిన వ్యక్తిగా మంచి వ్యక్తిగా పేరుతెచ్చుకున్నారని మా తెలంగాణ టి. వి. యాజమాన్యం వారు అన్నారు. టి. వి. యాజమాన్యం రాజేష్ మాట్లాడుతూ ఆయన అకాల మరణం మా మనసులను కలచివేసిందని ఆయన ఆత్మకు భగవంతుడు శాంతి చేకూర్చాలని, వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నామని అన్నారు. ఆయన భౌతిక కాయానికి అంత్యక్రియలు రాంపల్లిలో నిర్వహించడం జరిగిందని తెలిపారు.

## దళిత గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేయాలి

**మాల మహానాడు. జాతీయ అధ్యక్షులు పబ్బతి శ్రీకృష్ణ**

హైదరాబాద్ /మేజర్ న్యూస్ : దళిత గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేయాలనీ మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పబ్బతి శ్రీకృష్ణ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం గన్ పౌండ్రి లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడుతూ...తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వానికి దళిత జాతి పై, నిజంగా ప్రేమ ఉంటే వెంటనే దళిత గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేయాలనీ, గ్రామాలను అభివృద్ధి చేసుకోవటానికి ప్రత్యేకంగా ప్రభుత్వ నిధులు కేటాయించాలని శ్రీకృష్ణ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప మంత్రిని కోరారు. ఎస్సి ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు సక్రమంగా అమలు చేయకుండా ప్రభుత్వం తప్పు దారి మల్లించవద్దని విజ్ఞప్తి చేసారు. గతం లో పాలకులు చేసిన తప్పులను, ఈ ప్రభుత్వం చేయకూడదన్నారు. ఎస్సి కార్పొరేషన్ నిధుల కోసం కేంద్ర సామాజిక సంస్థ %చీూఖీణజ% తో ఒప్పందం కుదుర్చుకొని నిరుద్యోగ,దళిత యువత కు రుణాలు ఇవ్వాలని తెలంగాణా ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. మాల మహానాడు అంటరాని కులాల ఐక్యత, అభివృద్ధి, అధికారం కోసం పోరాటం చేస్తుందన్నారు. మాల ల పైన విషం చిమ్మడం మానుకొవాల న్నారు. ఎలాంటి వ్యాపారం లేకుండా ఎట్లా ఆస్తులు కుడ పెట్టాడో మొత్తం దళిత సమాజానికి చెప్పాల్సిన బాధ్యత మందకృష్ణ పైన ఉన్నదని డిమాండ్ చేసారు. వర్గీకరణ మంత్రం అనేది రేపు రాబోయే ఎన్నికల్లో బీజేపీద్వారా వర్గీకరణ తో ఎదిగిన మాదిగలు మాత్రమే లబ్ది పొందు తా రని, గ్రామీణ పేదలు ఇతర ఎస్సి కులాలు కావని. ప్రజలు ప్రభుత్వం గుర్తించాలని. ఎస్సి ల వర్గీకరణ అంశం లో బీసీ కులాల నాయకులు వేలు పెట్టవద్దని మనవి చేస్తున్నామని. బీసీ కులాల రిజర్వేషన్ ఎస్సి కులాల రిజర్వేషన్ వేర్వేరు. బీసీ లో ఏ బి సి డి విభజన జరిగిన తరువాత ఆయా కులాల మధ్య తరతమ్యాలు ఎందుకు పోలేదని ప్రశ్నించారు. సామజిక న్యాయం ఎందుకు జరగలేదని. అనవసరంగ ఎస్సి వర్గీకరణ విషయంలో బీసీలు జోక్యం చేసుకోవద్దని హెచ్చరించారు.

# సంబరంగా సంక్రాంతి పండుగ

**సంక్రాంతి పండుగ రోజు...కుటుంబ సభ్యులతో గుల్మోహార్ పార్క్‌ను సందర్శించిన పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ**





గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : సంక్రాంతి పండుగ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గుల్మోహర్ పార్క్ ను బుధవారం పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ కుటుంబ సభ్యులతో కలిసి పార్కులో సేద తీరారు.ఈ సందర్భంగా కాలనీ వాసులకు ఎమ్మెల్యే గాంధీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.పార్క్ లో కుందేలు, బాతులు ,కోళ్లు అన్ని రకాల పక్షులు ఉన్నాయి అని, అన్ని రకాల మొక్కలు ఒకే ప్రాంతంలో ఉండి ప్రజలకు స్వచ్ఛమైన ,ఆహ్లాదకరమైన వాతావరణం ఉండటం ఎంతో సంతోషమని అన్నారు.గుల్ మోహార్ పార్క్ కాలనీ కి జాతీయ స్థాయిలో అవార్డు రావడం చాలాసంతోషకరమైన విషయమని అన్నారు. పార్క్ ను జాతీయ స్థాయిలో గుర్తింపు కు తీసుకురావడానికి కృషి చేసిన కాలనీ అసోసియేషన్ ప్రతినిధులను, కాలనీ వాసులను ఆయన ప్రత్యేక అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట గుల్ మోహార్ కాలనీ రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ షేక్ ఖాసీం,ఎమ్మెల్యే గాంధీ మనవడు ఆర్య వీర్, మనవరాలు అన్య, నాయకులు కావూరి అనిల్, పోతుల రాజేందర్, కాశినాథ్ యాదవ్,అనంద్ తదితరులు పాల్గొన్నారు

# సర్వ మతాలకు నిలయం హైదరాబాద్ మహా నగరం



## –ఛత్తీస్‌ఘడ్ ఎమ్మెల్యే కున్వర్ సింగ్ నిషాద్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ మహానగరం సర్వ మతాలకు నిలయమని,తెలంగాణలో గంగా,జమున తహేజిబ్ నడుస్తుందని ఛత్తీస్‌ఘడ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఏమ్మెల్యే కున్వర్ సింగ్ నిషాద్ అన్నారు. కైట్ అండ్ స్వీట్స్ ఫెస్టివల్ కార్యక్రమంలో రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్‌తోకల్సి కుటుంబ సమేతంగా పాల్గొని కైట్ స్వీట్ జోన్లను సందర్శించి, సంతోషాన్ని వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం సంక్రాంతి పండుగ సందర్భంగా పెరెడ్ గ్రౌండ్‌లో మూడు రోజులపాటు కైట్ అండ్ స్వీట్స్ ఫెస్టివల్‌ను నిర్వహించడంద్వారా హైదరాబాద్ తెలంగాణ కీర్తి నలుదిశల వ్యాప్తి చెందుతుందన్నారు. రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ ప్రసంగిస్తూ మూడు రోజుల అంతర్జాతీయ కైట్ అండ్ స్వీట్స్ ఫెస్టివల్‌లో సుమారు 15లక్షల మంది పాల్గొనడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మెరుగైన సదుపాయాలు కల్పించిందన్నారు. 400 సంవత్సరాలకుపైగా చరిత్ర కలిగిన హైదరాబాద్ మహా నగరం సర్వ మతాల సంస్కృతికి,సాంప్రదాయాలకు నిలయంగా నిలుస్తుందన్నారు. ఈ సందర్భంగా స్టేజీమీద కళాకారులు జానపద,తెలుగు హిందీ పాటలతోపాటు తెలంగాన ఉధ్యమ గీతాలు పాడుతూ అందరిని ఎంతో మంత్రముగ్ధుల్ని చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు, పోలీసులు అధికార,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మకు శుభాకాంక్షలు

**నలంద ఛైర్మన్ మంతెన శ్రీనివాస రాజా**



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: ఏపీ నరసాపురం పార్లమెంట్ సభ్యులు, కేంద్ర మంత్రి (యూనియన్ మినిస్టర్ ఫర్ స్టేట్) భూపతిరాజు శ్రీనివాస వర్మను హైదరాబాద్ వెంగళరావునగర్‌లోని నలంద విద్యా సంస్థల ఛైర్మన్ మంతెన శ్రీనివాస రాజా మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆయన కేంద్ర మంత్రికి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస రాజా మాట్లాడుతూ భూపతిరాజు శ్రీనివాస వర్మతో తమకున్న సాన్నిహిత్యాన్ని గుర్తుచేశారు. కేంద్రమంత్రిని కలిసిన వారిలో ఏపీ గిడ్డంగుల శాఖ ఛైర్మన్ తదితరులున్నారు.

# సంక్రాంతి పండుగ పర్వదినాలు సమైక్యతకు చిహ్నం : డాక్టర్ రవిశేఖర్ రెడ్డి



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : సంక్రాంతి పండుగ పతంగులను ఎగురవేయడము కులమతాలకు అతీతంగా ప్రాంతీయతత్వం లేకుండా సమైక్యతను చాటుదామని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి, గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ మాజీ అధికారప్రతినిధి డాక్టర్ పి.వి.రవిశేఖర్ రెడ్డి అన్నారు. మంగళ, బుధ వారములు యువతకు పతంగులు పంపిణీ చేసిన డాక్టర్ రవిశేకర్‌రెడ్డి వెంగళ్‌రావ్‌నగర్ కాలనీలో స్వయంగా పతంగులను ఎగురవేసి డిజె సౌండ్స్‌తో యువతి యువకుల్లో ఉత్సహాన్ని నింపారు. చైనా మాంజా అతి ప్రమాదకరమని దీనిపై యువతి యువకులు అవగాహన పెంచుకొని తద్వారా ప్రమాదాలను నివారించాలని డాక్టర్ రవిశేఖర్‌రెడ్డి సూచించారు.

# బిజెపి, ఆల్వాల్ డివిజన్ అధ్యక్షునిగా కార్తిక్ గౌడ్



ఆల్వాల్, మేజర్ న్యూస్ :బిజెపి అధిష్టానం అల్వాల్ డివిజన్ అధ్యక్షుడిగా కార్తీక్ గౌడ్ రెండవసారి ఎన్నికైనారు తనపై ఉంచిన నమ్మకం ను వమ్ము కాకుండా కార్యకర్తలు అందరిని కలుసుకొని పార్టీని ముందుకు తీసుకు వెళ్ళడమే తన ప్రధాన ధ్యేయమని కార్తీ గౌడ్ అన్నారు. ఈ సందర్బంగా మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ను మర్యాదపూర్వకంగా కలిసి కృత్ఞతలు తెలిపారు. ఆల్వాల్ డివిజన్ బి. జె. పి. అధ్యక్షునిగా తిరిగి ఎన్నికైనందుకు కార్తీక్ గౌడ్ ను ఎం. పి. ఈటల రాజేందర్ అభినందించారు ఈ కార్యక్రమంలో మాణిక్య రెడ్డి బాబి అధికారి ఆర్ అనిల్ కుమార్ యాదవ్ ఉన్నారు

# తెలంగాణలో అరాచక పాలన కొనసాగుతోంది : లోక్ దళ్



హైదరాబాద్ / మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రం లో ఆరాచక, నియంతృ త్వ పాలన కోన సాగుతోందని, భారత జాతీయ లోక్ దళ్ పార్టీ, జాతీయ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు. పుల్లూరు వెంకట రాజేశ్వర్ రావు మండిపడ్డారు. బుధవారం పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లా డుతూ, ముఖ్యమంత్రి పాలన పై దృష్టి పెట్టకుండా, ప్రతిపక్ష పార్టీల నాయకులను వేధించడమే లక్ష్యం గా పాలన నడుస్తోందని విమర్చించారు.ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, వారి దృష్టి మల్లించడానికి గత ప్రభుత్వం పై నిందలు వేస్తూ కాలం గడుపుతున్న ముఖ్యమంత్రి ప్రజల విశ్వాసాన్ని కోల్పోతున్నారని ఆరోపించారు. ప్రశ్నించే వ్యక్తుల పై అక్రమ కేసులు, బెదిరింపులు, దాడులు, మానసిక వేధింపులకు పాల్పడడం ప్రభుత్వానికి శ్రేయస్కారం కాదని పుల్లూరు హితవు పలికారు. ఎమర్జెన్సీ కాలాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం గుర్తు చేస్తోందన్నారు. ఇందిరమ్మ ఇళ్ళు, రైతు భరోసా, రుణమాఫీ ఏమయిందని పుల్లూరు ప్రశ్నించారు.కుల గణన ఎక్కడ జరిగిందో ప్రభుత్వం చెప్పాలని, అధికారులు పూర్తి స్థాయిలో ఇంటింటికి తిరగలేదని, పూర్తి స్థాయిలో సర్వే జరగలేదని పుల్లూరు ఆరోపించారు.

# చిన్నారులకు గాలిపటాలను పంపిణీ చేసిన బీజేపీ కీర్తి హర్షకిరణ్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సంక్రాంతి పండుగ పురస్కరించుకొని బీజేపీ నాయకులు శ్రీనివాస్ నగర్‌లో మేకల కీర్తి హర్షకిరణ్ చిన్నారులకు గాలిపటాలు, దారాలను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో సాయి యాదవ్, సతీష్, నాగరాజ్, రాము, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.